క్లుప్తంగా

7న దివ్యాంగులకు కృత్రిమ పాదాలు పంపిణీ

మిర్యాలగూడ : ఏకం యూఎస్‌ఏ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఖమ్మం సహకారంతో పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రమాదవశాత్తు కాలు కోల్పోయిన 110 మందికి ఈనెల 7న ఉచితంగా కృత్రిమ పాదాలు అందించనున్నట్లు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ప్రోగ్రామ్ చైర్మన్ రేపాల అంతయ్య, కోఆర్డినేటర్లు గౌరు దయాకర్, రంగాహరినాథ్‌లు శుక్రవారం తెలిపారు. జూలైలో కృత్రిమ పాదాల సైజుల ఎంపిక శిబిరంలో పాల్గొన్న దివ్యాంగుల్లో 110మంది సైజులను సేకరించామని, వారందరికి ఈనెల 7న కృత్రిమ పాదాలు అందిస్తామన్నారు.

వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు కొణతం లింగారెడ్డి శుక్రవారం అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న బహుళ జాతి కంపెనీ శీతల పానియాలను నిషేధించాలని, భూ రెవెన్యూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన పనికి ఆహార పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

డిండి : పట్టణానికి చెందిన జి.నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం నిర్వహించిన ఆమె దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని డిండి యువత చేయూత వారి ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థికసాయంగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శైలేష్, శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, ఖయ్యూం పాల్గొన్నారు.

గుండెపోటుతో జర్నలిస్టు భాస్కర్ మృతి



మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణానికి చెందిన టీవీ 5, సిటీ కేబుల్ సీనియర్ జర్నలిస్ట్ దండ భాస్కర్(52) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతిచెందారు. రోజుమాదిరిగానే సిటీ కేబుల్ కార్యాలయానికి సాయంత్రం వెళ్లిన భాస్కర్ న్యూస్ ఎడిటింగ్ చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయాడు. ఆ సమయంలో ఆఫీసులో ఎవరూ లేకపోవడంతో చాలా సమయం తరువాత తోటి జర్నలిస్టులు వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే భాస్కర్ మృతిచెందినట్లు నిర్ధారించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన మృతిపట్ల మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముప్పా రామారావు, జర్నలిస్టులు సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. కాగా ఆయన అంత్యక్రియలు శనివారం మిర్యాలగూడలో జరగనున్నాయి.

వైభవంగా గణనాథుడి శోభాయాత్ర



కొండమల్లేపల్లి : గణేశ్ శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు



దేవరకొండ : ద్విచక్ర వాహనంపై గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న కాలనీ వాసులు



మిర్యాలగూడ టౌన్ : శోభాయాత్రలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



పెద్దఅడిశర్లపల్లి : గణేశ్ మండపం వద్ద కుంకుమార్చన చేస్తున్న మహిళలు



దేవరకొండ : కొండభీమనపల్లి చెరువు వద్ద క్రేన్ ద్వారా గణనాథుడి విగ్రహాల నిమజ్జనం



డిండి : అజ్మాపురం పుష్కరఘాట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న దేవరకొండ ఆర్డీఓ



మిర్యాలగూడ టౌన్ : నిమజ్జనానికి తరలివెళ్తున్న కాగితపు గుజ్జు గణనాథుడు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



మిర్యాలగూడ అర్బన్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జనమైత్రి ఫౌండేషన్ సభ్యులు



మిర్యాలగూడ టౌన్ : బీసీ సంఘం భవనంలో..



మిర్యాలగూడ టౌన్ : మేరెడ్డి గ్రంథాలయంలో..

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఎస్‌పీ క్యాంపులో శుక్రవారం పతంజలి యోగా సాధకులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే యోగా క్లబ్ ఆధ్వర్యంలో 18మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మహాత్మాజ్యోతిబాపూలే బీసీ భవనంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిటైర్డ్ అధ్యాపకులతో పాటు ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. తన ఓనమాలు నేర్పిన గురువు, టూ టౌన్ ఏఎస్‌ఐ తోట మట్టయ్యను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యాయులు రాపోలు పరమేశ్ గురువుకు శాలువాను కప్పి ఘనంగా సత్కరించారు.

మిర్యాలగూడ అర్బన్ : ఉపాధ్యాయులను గౌరవించడం అభినందనీయమని ఎంఈఓ బాలు నాయక్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.మునీర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

రూ.3.04లక్షలు పలికిన లడ్డూ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రెడ్డికాలనీలో రెడ్డికాలనీ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గుడుగుంట్ల నగేష్ రూ. 3.04లక్షలకు పాడి సొంతం చేసుకున్నారు. అదే విధంగా హనుమాన్‌పేట రామాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలంపాటలో హనుమాన్‌పేటకు చెందిన వ్యక్తి రూ.లక్ష రూపాయలకు పైగా వేలం పాట పాడి కైవసం చేసుకున్నారు.

డాక్టర్స్ కాలనీలో 1.81లక్షలు

మిర్యాలగూడ అర్బన్: వినాయక చవితి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద శుక్రవారం వినాయక లడ్డూ వేలం జోరుగా సాగింది. గతంలో కంటే అత్యధికంగా రూ. 1 లక్ష 81 వేల రూపాయలకు పాడి డాక్టర్ సతీష్‌కుమార్ లడ్డూను సొంతం చేసుకున్నారు. అనంతరం గణేషుడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

హాలియాలో రూ.1.55లక్షలు

హాలియా : హాలియా పట్టణంలోని అనన్య గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి లడ్డూ వేలం నిర్వహించగా తల్లపురెడ్డి శ్రావ్యరెడ్డి, బ్రహ్మారెడ్డి దంపతులు రూ. 1,55,000కు దక్కించుకున్నారు. కలశం పాటను ఆంగోతు శిల్పానాయక్ రూ.35000కు దక్కించుకున్నారు. అదే విధంగా సాగర్ రోడ్డులో వివేకానంద యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి లడ్డూకు వేలం నిర్వహించగా నాగలక్ష్మి, సైదులు యాదవ్ దంపతులు రూ.29,116కు దక్కించుకున్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

హాలియా : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్స్, మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఫీజులపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికి కనీసం పెండింగ్ ఫీజులపై చర్చ కూడా చేయడం లేదన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఉద్యోగాలు, ఇతర కోర్సుల్లో ప్రవేశానికి పూర్తి ఫీజులను వసూల్ చేస్తున్నారన్నారు. తక్షణమే స్పందించి ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.8నెలలుగా మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదలచేయకపోవడం వల్ల ఒక పక్క వార్డెన్స్, మరోపక్క విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి కోరే రమేష్, నాగరాజు, అరవింద్, చారి. వర్షిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ జయంతిని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు రజకులు భారీగా తరలిరావాలని రజక సంఘం నేతలు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులోని మహాత్మాజ్యోతిరావ్ పూలే బీసీ భవనంలో రజక సంఘం అత్యవసర సమావేశాన్ని ఆ సంఘం సీనియర్ నేత బాసాని గిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈనెల 8న చాకలి ఐలమ్మ వర్ధంతి, 26న జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రజకులు తమ హక్కుల కోసం, హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు యాదగిరి, ఎర్రబెల్లి దుర్గయ్య, నల్లగంతుల నాగభూషణం, జంజిరాల నాగరాజు, కుమ్మరికుంట్ల సుధాకర్, బండిరాజుల యల్లయ్య, తుకారం, రాజశేకర్, రాజు, నారాయణ, చంటి, వెంకన్న, బాలరాజు తదితరులున్నారు.

యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



గుర్రంపోడులో రాస్తారోకో చేస్తున్న రైతులు

గుర్రంపోడు : మండలకేంద్రంలో శుక్రవారం కూడ రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. నిన్నటి రోజున టోకెన్‌లు తీసుకున్న రైతులతోపాటు యూరియా కోసం పెద్ద సంఖ్యలో మరుసటి రోజు మళ్లీ టోకెన్‌ల కోసం చేరుకోగా టోకెన్‌లు లారీకి సరిపడా 200 మాత్రమే ఇచ్చారు. దీంతో నిరాశతో వెనుదిరిగారు. యూరియా కోటా మండలానికి పెంచి లారీలు ఎక్కువగా వచ్చేలా చూడాలంటూ నల్లగొండ దేవరకొండ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. పోలీసులు వచ్చి రైతు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుల వనమాల కామేశ్వర్, జక్కల నర్సింహ్మా, ఎల్లేష్ రైతులు పాల్గొన్నారు



అడవిదేవులపల్లి : యూరియా కోసం చెప్పులను వరుసలో ఉంచిన రైతులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద రెండో రోజు శుక్రవారం యూరియా కోసం రైతులకు ఇబ్బందులు తప్ప లేదు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు తెల్లవారు ఝాము నుంచి యూరియా కేంద్రం చెప్పులు, ఆధార్ కార్డులను క్యూలో పెట్టారు. లారీ ఒక్కటే రావడంతో రైతుకు ఒక్కొక్కటి చొప్పున యూరియా అందించారు. దీంతో తెల్లవారుజాము వచ్చిన రైతులకు కనీసం మంచినీటి వసతి కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. పోలీస్ బందోబస్తు మధ్య యూరియాను రైతులకు అందించారు. .

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి

డిండి : మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో ముస్లిలు మిలాద్ ఉన్ నబిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి స్థానిక ఖాద్రియా మసీదులో ముస్లింలు జాగారణ చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మజీదు వద్ద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడు షేక్.ఉమర్, ప్రధాన కార్యదర్శి ఖయ్యూం, పీర్‌మహ్మద్, ఖలీం, ఖాదర్, రఫీదు, చాంద్‌పాషా, రహీం, సలీం, మైనొద్దిన్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



అవార్డు అందుకుంటున్న షేక్ సయ్యద్‌పాషా ఎస్ఏ హిందీ, కల్లేపల్లి, దామరచర్ల

ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి సత్కరించారు. -సాక్షి నెట్‌వర్క్



సీహెచ్.వెంకటమ్మ, హెచ్ఎం, మాడుగులపల్లి
జి. పరమేశ్వర్, హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ బకల్వాడ
ఎల్.బాలు, హెచ్ఎం యాద్గారుపల్లి
ఎన్. సత్యనారాయణ, హెచ్ఎం శెట్టిపాలెం
కరుణాకరరెడ్డి, హెచ్ఎం బకల్వాడ, మిర్యాలగూడ
జి. చిన్నయ్య, ఎస్ఏ మ్యాథ్స్, బకల్వాడ



వై. రూన్సి లక్ష్మి, గెజిటెడ్ హెచ్ఎం, పెద్దవూర
యు. సైదిరెడ్డి, హెచ్ఎం చెన్నాయిపాలెం
ఎం.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఎఫ్ఏసీ, కంపాసాగర్
ఎస్.మునీశ్వరి, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, అడవిదేవులపల్లి
ఎ. శ్రీనివాస్, ఎస్ఏ తెలుగు, అడవిదేవులపల్లి
ఆర్.జ్యోతి, పీహెచ్ఎస్ఎం, ఎంపీపీఎస్ మారేపల్లి
ఎస్.సైదులు, ఎస్ఏ బయో సైన్స్, హాలియా
శ్రీరంజన్, ఎస్ఏ హిందీ, నడికుడ, గుర్రంపోడు
ఎ.వెంకటయ్య, ఎస్ఏ ఇంగ్లీష్, పోచంపల్లి
ఎస్.కె. ముంతాజ్‌బేగం, ఎస్ఏ ఇంగ్లీష్, మిర్యాలగూడ
వీరరాఘవులు, ఎస్ఏ ఇంగ్లీష్, మిర్యాలగూడ



పోలేని వెంకటయ్య, ఎస్ఏ సోషల్, యాద్గార్‌పల్లి
శ్రీధర్‌రెడ్డి, ఎస్ఏ సోషల్, మిర్యాలగూడ
షేక్ సయ్యద్‌బాబా, ఎస్ఏ తెలుగు ఇస్లాంపుర
ఎన్. జనార్దన్, ఎస్ఏ మ్యాథ్స్, ఆగామోత్కూర్
పి. మధుసూదన్‌రెడ్డి, పీఎస్‌హెచ్ఎం, గన్నెర్లపల్లి
బి. వెంకటేశం, ఎస్ఏ తెలుగు, జి.గౌరారం
పర్హానా, ఎస్ఏ హిందీ, కుర్మేడు, చింతపల్లి
సి.హెచ్.పద్మ, ఎస్ఏ ఇంగ్లీష్, తీపాడ్, చింతపల్లి
కె. విజయదుర్గ, ఎస్ఏ ఇంగ్లీష్, దిలావర్‌పూర్
వినయ్‌కుమార్, ఎస్ఏ ఇంగ్లీష్, దేవరకొండ
టి. రాధాబాయి, పీఎస్‌హెచ్ఎం, ఎంపీపీఎస్, దేవరకొండ



టి. శ్రీలక్ష్మీ, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, ముదిగొండ
కె. సైదులు, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, దేవరకొండ
ఆర్.శ్రీనివాస్, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, తాటికోల్
జి. అశోక్‌కుమార్, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, కొండమల్లేపల్లి
ఎస్. శ్రీదేవి, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, కొండమల్లేపల్లి
వి. ధనలక్ష్మి, ఎస్ఏ తెలుగు, తవక్లాపూర్, గుండ్లపల్లి
ఎం. ఉమాశంకర్, ఎస్ఏ సోషల్, గనపురం, గుడిపల్లి
ఆర్. భవాని, ఎస్ఏ హిందీ, నేరడుగొమ్ము
ఏ. కోటేష్‌నాయక్, పీజీటీ తెలుగు, నేరడుగొమ్ము
జి.మల్లారెడ్డి, ఎస్ఏ తెలుగు, ఎర్రబెల్లి, నిడమనూరు
ఆర్. శేఖర్ ఎస్ఏ మ్యాథ్స్, ఎర్రబెల్లి, నిడమనూరు



జి. విజయభాస్కర్, పీజీటీ ఎకనామిక్స్,టీజీఎం,పీపపల్లి
జీవన్‌కుమార్, ఎస్ఏ, పీఎస్, పీపపల్లి
ఎ. అమృతయ్య, ఎస్ఏ ఇంగ్లీష్ తిరుమలగిరి(సాగర్)
ఎస్. జాన్సిరాని, పీఎస్‌హెచ్ఎం, ఎంపీపీఎస్ ఆమనగల్
వై. ఉపేందర్, ఎస్ఏ ఇంగ్లీష్ జెడ్పీహెచ్ఎస్ వేములపల్లి
వై. లక్ష్మిప్రసన్న, ఎస్జీటీ ఎంపీయూపీఎస్, మొల్కచర్ల
ఆర్.దీప, ఎస్జీటీ ఎంపీయూపీఎస్, కీసరాయినిపల్లి
పి. నీరజ, ఎస్జీటీ ఎంపీపీఎస్ అన్నారం, అనుముల
వెంకట్‌రెడ్డి, ఎస్జీటీ అనుముల
వి. శకుంతల, ఎస్ఏ హిందీ, వెల్మగూడెం, పెద్దవూర
ఎ.లక్ష్మీనర్సయ్య, ఎస్ఏ మ్యాథ్స్, త్రిపురారం